# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 21 జనవరి 2025

Digital Edition




# కుర్చీ దిగిన బైడెన్

## - అధ్యక్షుడిగా చివరి గంటల్లో వారికి క్షమాభిక్ష

ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు జో బైడెన్ , కమల హారిస్ వీడ్కోలు చెప్పారు.అమెరికా ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కినందుకు ఎంతో గౌరవంగా ఉందని ఈ మేరకు వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ క్రమంలో వైట్ హౌస్కు వచ్చిన కాబోయే అధ్యక్షుడు ట్రంప్ , ఆయన సతీమణి మెలానియాకు.. బైడెన్ దంపతులు ఘన స్వాగతం పలికారు. అందరూ కలిసి టీ పార్టీలో పాల్గొన్నారు. కాగా, అధ్యక్ష పీఠం దిగే ముందు చివరి నిమిషాల్లో బైడెన్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో ట్రంప్ను విమర్శించిన అమెరికా వైద్య నిపుణుడు డాక్టర్ ఆంటోనీ ఫౌచీ, రిటైర్డ్ జనరల్ మార్క్ మిల్లె తదితరులకు ముందస్తు క్షమాభిక్ష ప్రసాదించారు. వీరితో పాటు క్యాపిటల్ హిల్ దాడులపై విచారణ జరిపిన హౌస్ కమిటీ సభ్యులకు సైతం ఉపశమనం కలిగించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతీకార చర్యలు తీసుకునేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టినట్లు బైడెన్ వెల్లడించారు.

# సిగ్నల్ లేకపోయినా 4జీ సేవలు




ప్రజా గొంతుక డెస్క్ మొబైల్ కనెక్టివిటీని విప్లవాత్మకంగా మార్చే దిశగా భారత ప్రభుత్వం ఒక కీలక ముందడుగు వేసింది. ఇంటర్-సర్కిల్ రోమింగ్ ఫీచర్‌ను పరిచయం చేస్తోంది.దీంతో బీఎస్ఎన్ఎల్ , జియో ,ఎయిర్‌టెల్ ఇలా నెట్‌వర్క్ ఏదైనా వినియోగదారులు వారి ప్రాథమిక ప్రొవైడర్‌కు సిగ్నల్ కవరేజ్ లేనప్పటికీ, అందుబాటులో ఉన్న ఏదైనా నెట్‌వర్క్‌ని ఉపయోగించి 4జీ సేవలను పొందే ఆస్కారం ఉంటుందిఏమిటీ ఇంటర్ సర్కిల్ రోమింగ్?ఇంటర్-సర్కిల్ రోమింగ్ అనేది నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పంచుకోవడానికి టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌లను ఎనేబుల్ చేసే ఒక అద్భుతమైన ఫీచర్. డిజిటల్ భారత్ నిధి -నిధులతో కూడిన మొబైల్ టవర్ల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఈ సర్వీస్, తమ నెట్‌వర్క్ ప్రొవైడర్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వం నిధులు సమకూర్చే టవర్ల ద్వారా 4జీ సేవలను ఉపయోగించుకునే వెసులుబాటును వినియోగదారులకు కల్పిస్తుంది.ఇంతకుముందు డిజిటల్ భారత్ నిధి టవర్‌లు వాటి ఇన్‌స్టాలేషన్‌కు బాధ్యత వహించే టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌లకు మాత్రమే మద్దతిచ్చేవి. అంటే ఒకే ప్రొవైడర్‌కు మాత్రమే యాక్సెస్ ఉండేది. ఇంటర్-సర్కిల్ రోమింగ్ ఫీచర్‌తో వినియోగదారులు ఇప్పుడు భాగస్వామ్య నెట్‌వర్క్‌లను వినియోగించుకుని అంతరాయం లేని మొబైల్ సేవలు పొందవచ్చు.


# భారీ శబ్దాలు చేస్తున్న డ్రైవర్లు..

ప్రజా గొంతుక డెస్క్ చాలా మంది రోడ్ల మీద ఇష్టమున్నట్లు వాహనాలు నడిపిస్తుంటారు. కొంత మంది పెద్దగా హరన్ మోగిస్తు హల్ చల్ చేస్తుంటారు.మరికొందరు ఇష్టమున్నట్లు రాంగ్ రూట్లలో వాహనాలు నడిపిస్తుంటారు. అంతే కాకుండా..రోడ్లపై వెళ్తు ఇతరుల వాహానాలకు యాక్సిడెంట్ చేస్తుంటారు. తప్పతాగి వాహనాలను నడిపిస్తుంటారు.చాలా మందికి వాహనాలు సరిగ్గా నడిపించడం రాకున్న కూడా.. బైటకు తీసి ఇతరుల ప్రాణాలు పోయేందుకు కారణమౌతుంటారు. ట్రాఫిక్ పోలీసులు ఎప్పుడు కూడా వాహనాలు జాగ్రత్తగా నడిపించాలని చెప్తుంటారు. ట్రాఫిక్ నియమాలను వయోలేట్ చేయొద్దని అవగాహన కల్పిస్తుంటారు.కానీ కొంత మంది తాగి ట్రాఫిక్ రూల్స్ ను వయోలేట్ చేస్తుంటారు. చాలా మంది పోలీసులు ట్రాఫిక్ వయోలేట్ చేసిన వాళ్లకు వెరైటీగా పనిష్మెంట్ లు ఇస్తుంటారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన పనిష్మెంట్ ప్రస్తుతం వార్తలలో నిలిచింది.



# శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత

ప్రజా గొంతుక డెస్క్ నీన్నటిదాకా స్వామియే శరణమయ్యప్ప అంటూ మారుమోగాయి శబరిమల గిరులు. కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండల పూజ కోసం, మకర విళక్కు మహోత్సవం కోసం భారీగా భక్తులు వచ్చి అయ్యప్ప స్వామికి పూజలు చేశారు.ఇక మండల పూజ, మకర విళక్కు పూజ ముగియడంతో నేడు అయ్యప్ప స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు అధికారులు పేర్కొన్నారు.



# రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ

ప్రజా గొంతుక డెస్క్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సీనియర్ నేతలతో రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ పార్టీ అధ్యయన కమిటీ వేసింది. రెండు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించనున్నది ఈ కమిటీ.పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు, దుర్భర వ్యవసాయరంగ పరిస్థితులపై అధ్యయనం చేయనుంది. రెండు వారాల అధ్యయనం తర్వాత నివేదిక రూపకల్పన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గారికి నివేదిక అందజేయనుంది. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కమిటీలో, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ సభ్యులుగా ఉన్నారు.



# తెలంగాణలో మళ్ళీ పొంగనున్న బీర్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ మందుబాబులకు యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో నిలిచిపోయిన బీర్ల సరఫరాను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. తమకు బకాయిలు చెల్లించడం లేదని, ధరలు పెంచుకోవడానికి కూడా అనుమతించడం లేదని పేర్కొంటూ ఇటీవల తెలంగాణకు బీర్ల సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వం.. ఎవరు ఎంత ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించినా తాము ధరలు పెంచడానికి అంగీకరించేది లేదని తేల్చి చెప్పింది. అదే విధంగా గత ప్రభుత్వం వదిలిన బకాయిలను తమ ప్రభుత్వం మెల్లగా చెల్లిస్తుందని వెల్లడించింది. ఇంతలో ప్రభుత్వం చర్చలు జరపడానికి యూబీ సంస్థ సన్నద్ధమైంది. ఈ చర్చలు నడుస్తున్న క్రమంలో తెలంగాణకు బీర్ల సరఫరాను పునరుద్ధరించాలని నిర్ణయించుకుంది. బీర్ల ధరల పెంపు, పాత బకాయిల విడుదలపై సానుకూలంగా స్పందించింది.



# కుటుంబ వ్యవస్థ ఇక త్వరలోనే కూలిపోతుంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అందుకు గల కారణాలు.చిన్నతప్పులను కూడా భరించలేని అసహనం.ఓర్పు లేకపోవడం.పిల్లలు,పెద్దలు కూర్చొని మనస్ఫూర్తిగా మాట్లాడుకోలేకపోవడఎక్కువ సమయం టీవీ,ఫోన్లు,ఇతర నెట్ ప్రోగ్రాంలలో మునిగిపోవడం.ఎక్కడో ఉన్న సినిమా హీరో, హీరోయిన్లు ఏం తిన్నారో,ఏం చేస్తున్నారో చెప్పగలరు కానీ, ఇంట్లో అమ్మ నాన్న ఏం తిన్నారో వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియదు చిన్న విషయాలకు అలిగి,స్వంత వారితో కూడా దూరంగా ఉండటం,కోపం వల్ల కుటుంబం అంతా చెదిరిపోవడం.ఆర్థిక విషయాలలో ఇంటి పెద్దల సలహా తీసుకోకపోవడం భార్యాభర్తలు.తరుచు గొడవలు పడుతుండడంతో పిల్లలు పెళ్లి అంటే భయం కలుగుతుంది.పెళ్లి వద్దనుకునే స్థితికి వచ్చేశారు.మనిషికి మరో మనిషంటే గిట్టనితనం.పెత్తనం కోసం పోరాటం.ఒంటరితనం ఇష్టపడుతున్నారు.మధ్యవర్తిత్వం నడిపేవారు లేరు.ఎవరిష్టానికి వారన్నారు. మంచి చెప్పినా నచ్చటం లేదు.కుటుంబ నిర్వహణ అనేది గొప్ప కళ.అది తెలియక పోవడం మరో కారణం.మానవ సంబంధాలు, సున్నితత్వం మరచిపోయి,మొరటు వ్యవహారం వచ్చేసింది.భార్యాభర్తలు కలిసి కుటుంబాన్ని నడపడం మర్చిపోయారు.నేను చెపితే చేయాలి అనే ధోరణి ప్రబలిపోయింది.సోషల్ మీడియాలో లో జరిగిందే నిజం,ఇంట్లో జరిగేది ఒక డ్రామా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.ఎవరైనా మరణిస్తే ఒక ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు.ఇండ్లకు వెళ్లి పలకరించడం లేదు.మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి లేదు.ప్రజలంతా ఎవరికి వారే అన్నట్లు,నిర్లిప్తంగా ఉండిపోతున్నారు%శీ% ప్రక్కనే గొడవలు అవుతున్నా చూస్తూ వెళుతున్నారు తప్ప,ఆపే ప్రయత్నం చేయని పరిస్థితి.ఇదే పరిస్థితి కొనసాగితే, అతి త్వరలో కుటుంబ వ్యవస్థే కాదు,అసలు మానవ సంబంధాలు కూడా తెగిపోతాయి.

# జనవరి 26న 4 పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ ప్రజలు జనవరి 26 ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే.ఆ రోజు గణతంత్రి దినోత్సవం మాత్రమే కాదు.తెలంగాణ ప్రజలకు అది అతిపెద్ద పండుగ రోజు. ఎందుకంటే.ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం 4 పథకాలను అమలు చెయ్యబోతోంది. అవి రైతు భరోసా.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,3.ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ,కొత్త రేషన్ కార్డుల జారీ.ఈ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు ఆల్రెడీ జోరుగా సాగుతున్నాయి.ఈ క్రమంలో మంత్రి సీతక్క ఏమన్నారో తెలుసుకుందాం.మహిళలకు మనీ తెలంగాణలో మహిళలను ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆమె మహిళల కోసం నిరంతరం ఏదో ఒక పథకం అమలయ్యేలా చేస్తూనే ఉన్నారు. తాజాగా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో కూడా.పేద మహిళలు తప్పని ప్రయోజనం పొందేలా ప్లాన్ చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా.అర్హులైన మహిళల అకౌంట్లలో సంవత్సరానికి రూ.12,000 జమ అయ్యేలా చేస్తున్నట్లు తెలిపారు.ఉపాధి హామీ ద్వారా కోటి మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా చెయ్యడమే కాకుండా.అన్ని వర్గాల మహిళల ఆర్థిక సంక్షేమాన్ని పెంపొందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందని మంత్రి సీతక్క గుర్తుచేశారు.మహిళా కార్మికులు ఈ రూ.12,000 ప్రయోజనం పొందనున్నారు.అర్హులను ఎంపిక చెయ్యడానికి ఉపాధి హామీ పథకం కార్డులను లెక్కలోకి తీసుకున్నారు.అలాగే ఆధార్ కార్డులను కూడా పరిగణనలోకి తీసుకొని.లబ్ధిదారులను ఎంపిక చేశారు.ముందుగా రూ.6,000: ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా. జనవరి 26న అర్హులైన మహిళల అకౌంట్లలో రూ.6,000 చొప్పున డబ్బు నేరుగా జమ అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల సంఘం తరపున (పిఓ) రాహుల్ కు కృతజ్ఞతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గత నెల జాతీయ మానవ హక్కుల సంఘం భద్రాచలం మండలంలో గల గ్రంథాలయమును సందర్శించి,వారి సమస్యలు తెలుసుకొని పత్రిక ప్రకటన ఇచ్చి,కొన్ని అంశాలు పొందుపరిచారు. దీనిమీద భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్,వెనువెంటనే స్పందించి తర్వాత రోజు గ్రంథాలయ పరిసరాలను పరిశీలించి, మరల 20 రోజుల తర్వాత వచ్చి పనులకు ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించారు.ఈ విధంగా స్వల్ప కాలంలో గ్రంథాలయ సమస్యకు పరిష్కారం చూపించి శరవేగంగా పనులు మొదలుపెట్టిన ఐటీడీపీఓ కి జాతీయ మానవ హక్కుల సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు మరియు విద్యా,వైద్యం, సాధారణ సదుపాయాలకు దూరంగా ఉంటున వలస ఆదివాసుల, వారి గ్రామాల సమస్యలు పై కూడా దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు వంశీ తేజ,గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గుగులోతు బాబు.పాడుతూరి ప్రేమ్ సాయి,శ్రీనివాస్,నక్క సాయి బాబు, అనీల్,అమన్,సాయికిరణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

# 33 ఫీట్ల వెడల్పుతో కూడిన రోడ్డు

పెద్దపులి నాగారం గ్రామం నుండి పెద్ద గోల్కొండ రింగ్ రోడ్డు వరకు 33 ఫీట్ల రోడ్డు

ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం నుండి ఎన్నో రోజుల నుండి పెద్ద గోల్కొండ అవుటర్ రింగ్ రోడ్డు వరకు గుంతల మయంగా మారిన రోడ్డుని పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ చొరవతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది తక్షణమే రోడ్డు సబితా ఇంద్ర రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపులి నాగారం గ్రామం నుండి పెద్ద గోల్కొండ అవుటర్ రింగ్ రోడ్ వరకు 33 ఫీట్ల రోడ్డు పనులు వేగవంతం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# అధ్యాపకుల సంఘం రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 20/01/25.కరుణాకర్.



హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో తెలంగాణ బి.సి. అధ్యాపకుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ ఆధ్యాపకుల సంఘం ఆంగ్ల నూతన సంవత్సరం 2025. క్యాలెండర్ స్టిక్కర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగారాష్ట్ర అధ్యాపకుల సంఘం అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం ఎంతో చరిత్రత్మకమైన ప్రాంతమని ఇక్కడ తెలంగాణ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమం విజయవంతమైందని అలాగే బీసీ ఉద్యమాన్ని కూడా విజయవంతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఠల్, ఉపాధ్యక్షులు, పరశురాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహస్వామి,సంతోష్ కుమార్, బి. శేఖర్,.శంకర్, మచ్చేందర్, ఈశ్వర్, కృష్ణ, రాష్ట్ర కార్యాలయ సిబ్బంది రాజేందర్, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, సోషల్ వెల్ఫేర్ గురుకుల మైనారిటీ వెల్ఫేర్ మొదలైన ప్రభుత్వ, ప్రైవేటు, కాంట్రాక్టు ఔట్సోర్సు, తదితర కళాశాలలో బోధించే అధ్యాపకులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ గ్రామ/వార్డు సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి లిఅదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీవోలు,, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ప్రక్రియ, గ్రామ/వార్డు సభల నిర్వహణపై (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిర్వహిస్తోన్న క్షేత్రస్థాయి సర్వే పరిశీలనలో అలసత్వం వహించకుండా వేగవంతం చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారాన్ని గావించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొని, పరిశీలించడం జరుగుతుందని వివరించారు.అదే విధంగా గ్రామ సభలు/వార్డు సభల ద్వారా, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా, మీ-సేవా కేంద్రాల ద్వారా, ఎంపిడిఓ కార్యాలయంలో కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పుల కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు.రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయాన్ని నిలువరించేలా స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, వేడుకల మందిరాలు, కోళ్ళ ఫారాలు, పరిశ్రమలు, గనులు, ఇటుక బట్టీ భూములను ప్రత్యేక శ్రద్ధతో ఆచితూచి గుర్తించాలని, ఈ గుర్తింపు సర్వే తీరులో ఎంతమాత్రం అజాగ్రత్త ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలని, ఒకవేళ అలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా కనీసం ఇరవై రోజుల పాటు కూలి పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు.లగ్రామ/వార్డు సభల నిర్వహణకు బ్యానర్ లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ సభలకు హాజరయ్యే అధికారుల, ప్రజల సంతకాలను తీసుకోవాలని, లబ్ధిదారుల ముసాయిదా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్లో అన్ని మండలాల తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్స్ అన్ని మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. 20/01/25 బీబీపేట్.మండలం.



,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఆరు గ్యారంటీల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని అర్హులకు అందజేసేందుకు అధికారులు క్షేత స్థాయి సర్వే నిర్వహిస్తున్నారన్నారు సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అపోహ వద్దని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్దే లక్ష్యంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు గత ప్రభుత్వం పదేళ్ళుగా రేషన్ కార్డులు జారీ చేయక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి ప్రక్రియ మొదలు పెట్టడంతో సామాన్య ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారన్నారు మొదటి జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురికావద్దని మళ్ళీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగనుందని ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# గోపా మండల అధ్యక్షుడిగా గట్టు మనోహర్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/స్టేషన్ ఘన్పూర్/ప్రతినిధి(ప్రసాద్):



గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(గోపా)మండల కమిటీని ఎన్నుకున్నారు.దీనికి సంబంధించిన వివరాలను సంఘం జిల్లా అధ్యక్షుడు మేకపోతుల.ఆంజనేయులు గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.మండల అధ్యక్షుడిగా డివిజన్ కేంద్రానికి చెందిన గట్టు.మనోహర్ గౌడ్ నియమించినట్లు తెలిపారు.ప్రధాన కార్యదర్శిగా గద్దె.అనిల్ గౌడ్,కోశాధికారిగా గట్టు.ప్రశాంత్ గౌడ్,ఉపాధ్యక్షులుగా చంద్రమౌళి గౌడ్,బూర.నరేందర్ గౌడ్,దొమ్మాటి.వినోద్ గౌడ్,కార్యదర్శులుగా వంగ.సదానందం గౌడ్,వీరగోని.పరుశురాములు గౌడ్,మోడేం.అరుణ్ కుమార్ గౌడ్,బూరుగు.రంజిత్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా గట్టు.నవీన్ కుమార్ గౌడ్,మాచర్ల కుమారస్వామి గౌడ్,చిర్ర.పూర్ణచందర్ గౌడ్ నియమించినట్లు ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

# తెలంగాణలో మళ్లీ పెరిగిన చలి. రేపు, ఎల్లుండి జాగ్రత్త.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. చలితో పాటు పొగ మంచు అధికంగా ఉంటోంది.పొగమంచు తెల్లవారుజామున ప్రారంభమై పది గంటల వరకూ ఉంటున్నది. దీంతో ఉదయం పూట వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్లేవారు మాస్కులు ధరించాల్సి వస్తోంది.రాష్ట్రంలో అత్యధికంగా 28 డిగ్రీలు, అత్యల్పంగా 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రానున్న రెండు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉదయం పూట పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. చలి తీవ్రత నేపథ్యంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్ జిల్లాలో కనిష్టంగా.. 9.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పటాన్ చెరులో 11, మెదక్ 13.3 డిగ్రీలు, రామగుండంలో 14.5,హన్మకొండలో 15 డిగ్రీలు, హైదరాబాద్ 15.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

# అంగనవాడి పిల్లలకు యూనిఫామ్ ను అందజేసిన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులు,అంగన్వాడి టీచర్ల సమన్వయంతో అంగనవాడి పిల్లలకు యూనిఫామ్ ను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క యూనిఫామ్ ను అంగనవాడి విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే ప్రజా సేవకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఇనగ్రేషన్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈదుల సుమిత్ర రామిరెడ్డి కుమారుడు సాయి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా.... అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న టువంటి సాయి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా... సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.... అదేవిధంగా ఇంకా ప్రజలలో కొనసాగాలని కోరుకుంటూ.... మీ అభిమానులు



# సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహా జాబ్ మేళా..

ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం... మహేశ్వరం మండల పరిధిలోని మన్సన్ పల్లి చౌరస్తాలో 24-01-2025 శుక్రవారం రోజున మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా జాబ్ మేళాలో 20 మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారు.... కాబట్టి ఈ అవకాశాన్ని 5 నుండి డిగ్రీ వరకు చదువుకున్న 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వయస్కులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుచున్నాము, వేతనం 18,000/- వేల నుండి 60,000/- వేల వరకు ఉంటుంది.గమనిక :- సుమారు 3000 ఉద్యోగాలు ఆందుబాటులో ఉంటాయి కాబట్టి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి




# కొండారెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం.

ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

కొండారెడ్డిపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో ఈ నెల 22 వ తేదీన ఉదయం 8 గంటలకి ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయనున్నారు కావున గ్రామంలో ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ షుగర్ బీపీ పరీక్షలు చేయించుకోగలరు గ్రామం లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్య క్రమాన్ని విజయ వంతం చేయగలరు అని మనవి..కానం ప్రేమ్ కుమార్ గౌడ్ కొండారెడ్డిపల్లి

# బి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 20:



భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటి 2025 నూతన సంవత్సరం క్యాలెండరును ఈ రోజు హైదరాబాద్ లోని బిఆర్ఎస్ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గత పది సంవత్సరాలు అన్ని రంగాల కార్మికులను కెసిఆర్ ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుందని అన్నారు.ప్రజల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ఇప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు రెండు మూడు నెలలకొకసారి కూడా జీతాలు విడుదల చేయడం లేదన్నారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగుల రెండు నెలల జీతాలను వెంటనే విడుదల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య,కనీస వేతనాల బోర్డు సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు మరియు అన్ని జిల్లాల బిఆర్టి యు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 118 దరఖాస్తులు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 20/01/25.కరుణాకర్



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణి లో అర్జీలను సమర్పించడం జరిగిందని, అట్టి దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు (118 ) సమర్పించారు. ఈ ప్రజావాణీలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డిఐ.పి.ఎస్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



సోమవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# లెఫ్ట్ కెనాల్ ఉద్యోగులకు సమస్యలపై మాజీ మంత్రి జానారెడ్డికి వినతిపత్రం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం:జనవరి :20



ఐ.యన్. టీ.యు.సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న ఆధ్వర్యంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ సిబ్బందికి దాదాపు గత 5 సంవత్సరాల నుండి టీ ఏ మరియు యూనిఫాం రావడం లేదని తెలిపారు.ఈ విషయంపై మాజీ మంత్రి జానారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ బ్రాంచ్ ఐ.యన్. టీ.యు.సి అధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు,కార్యదర్శి గోపిషెట్టి ఆంజనేయులు,నాగార్జునసాగర్ నియోజకర్గ ఐ.యన్. టీ.యు.సి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి వెంకటరామిరెడ్డి ఆర్థిక సహాయం.


శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 20:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన చిన్న బాలయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు ప్రజా సేవకుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అక్షరాల 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొల్ల మధు, గజేంద్రుల నర్సింలు, గొల్ల నాగేందర్, గడ్డం నరేష్, గొల్ల యాదగిరి, గొల్ల రాములు, గొల్ల దుర్గయ్య, గొల్ల బాగులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు సమాజ సేవకులే అమీర్‌అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి :20




శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తో అనుముల మండలం మధారిగూడేం గ్రామానికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్‌అలీ కలర్ పని చేసుకుంటూ వచ్చిన ఆదాయం నుండి కొంత భాగం నిరాశ్రయులైన వృద్ధులకు ఆనారోగ్య సమస్యలతో భాదపడే నిస్సహాయులకు సహాయం అందించే సంకల్పం తో అమీర్‌అలీ ఫౌండేషన్ స్థాపించి తనలాంటి ఆలోచన కలిగిన మిత్రులు శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాలని ప్రోత్సహిస్తూ అమీర్‌అలీ కి గతంలో బాబ సాహెబ్ అంబేద్కర్ పురస్కారం మరియు సేవ శిఖరం అవార్డు పొందారు వారి సేవలని అభినందిస్తూ జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మునిర్ అహ్మద్ షరిఫ్ మిర్యాలగూడ లో జరిగిన జనయేత్రీ ఫౌండేషన్ చతుర్ధ వార్షిక ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత తొలి మహిళ ఆడియో ఇంజనీర్ సాజీదఖాన్ చేతుల మీదుగా షీల్డ్ గుర్తింపుపత్రం తో సన్మానించారు ఈ సందర్భంగా అమీర్‌అలీ మాట్లాడుతూ సేవరంగంలో నాకు స్ఫూర్తినిచ్చే వారిలో డా.మునిర్ అహ్మద్ షరిఫ్ ఆధ్వర్యంలో పలురకాల సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈరోజు వారి ద్వారా నాకు ఈ అరుదైన గౌరవం లభించటం ఆనందంగా ఉంది సమాజసేవలో ముందుండే ప్రతి ఒక్కరికి ఈ పురస్కారం అంకితం నేను ఎవరికైనా సహాయం చెయ్యాలనే ఆలోచన రావడం నా ఆలోచన నా మిత్రులు ఫౌండేషన్ సభ్యుల సహకారంతో అచరించటం సేవరంగంలో యువతని ప్రోత్సహిస్తూ చెడు వ్యసనాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పిస్తూ అమీర్‌అలీ ఫౌండేషన్ కార్యక్రమాలు కోనసాగిస్తాం అని అన్నారు

# మంద జగన్నాధం కు నాకు మధ్య ఎంతో వ్యక్తిగత అనుబంధం ఉంది

ఆయన మన మధ్యన లేకపోవడం ఎంతో బాధాకరం వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటాం / కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి నివాళులు అర్పించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. హైదరాబాద్ సాగర్ రింగ్ రోడ్ లోని కేకే గార్డెన్ లో మంద జగన్నాథం గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంద జగన్నాథం తో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.2009 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా పార్లమెంటులో జగన్నాథం తో కలిసి ఉద్యమం లో కొడిన తీరు గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల ఆయన కమిట్మెంట్ అసాధారణమైనదని అన్నారు.కుటుంబం ధైర్యం కోల్పోద్దని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మునిసిపల్ చైర్మన్ లకి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

-టీడీఎస్ నిధుల విడుదల పట్ల హర్షం -సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
/తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ చైర్మన్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. సోమవారం మున్సిపల్ చాంబర్స్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చైర్మన్ మేయర్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల మేరుగైన అభివృద్ధిని సమర్ధంగా విధులు నిర్వహంచే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ గాంధీ,స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే సంకల్పంతో 73,74వ రాజ్యాంగ సవరణ చేస్తే దానిక తూట్లు పోడిచే విధంగా గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పురపాలక, పంచాయతీ రాజ్ నూతన చట్టాలను తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.చట్ట సవరణ వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అయి పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అధికారాలను ప్రభుత్వ అధికారులకు అప్పగించి పాలక వర్గాలపై ఆజాయాయిషి చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విఫలమై భవిష్యత్లో ద్వీతియ శ్రేణి నాయకత్వం రాకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నా పురపాలక చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.తెలంగాణ చరిత్రలో గత ప్రభుత్వ విధానాల వల్ల పురపాలికలు చితికి పోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత పదకొండు ఎండ్లుగా పేరుకుపోయిన టిడిఎస్ ను సుమారు రూ.2700,కోట్ల విడుదల చేసి ప్రజాపాలనకు దిక్సూచిగా నిలిచారని అన్నారు. ఈ నిధుల విడుదల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తు సిఎం కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి నిధులను తక్షణం అభివృద్ధికి వెచ్చించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ నిధులు రాష్ట్ర ఖజానా ద్వారా కాకుండా మున్సిపల్ సాధరణ నిధుల కింద ఖర్చు చేసే వేసులుబాటు కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డి నీ కోరారు.



# దేవాలయ భూములను కాపాడాలని కలెక్టర్ కు వినతి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..

గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, ఆంజనేయస్వామి, శివాలయాలకు సంబంధించిన అన్యాక్రాంతం అయిన దేవుని భూములకు హద్దు రాళ్లు పాతి దేవలయ అభివృద్ధికి సహకరించాలని దేవాలయ కమిటీ చైర్మన్ అయితగొని పరమేశ్ గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కి వినతి పత్రం అందజేశారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసిన సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో "వ్యయం 5 కోట్ల 41 లక్షల రూపాయలతో" 23, 24, 25, 08, 27, 28, 36, 37, 44 డివిజన్ ల లో చేపట్టిన, చేపట్టు వివిధ అభివృద్ధి పథకాలకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ప్రజా గొంతుక జనవరి 20 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండల పరిధిలో ముత్యాలంపాడు గ్రామం లో మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్ వివాహ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,తాటి పోతు రాజు మరియు అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.




# కేటీఆర్ నల్గొండ పర్యటన రద్దు...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా : జనవరి: 20

బీఆర్ఎస్ చేపట్టబోయే రైతు మహా ధర్నాకు పోలీసుల అనుమతి నిరాకరణపోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ నేతలుపోలీసుల అనుమతి విషయంలో ఇప్పుడే జోక్యం చేసుకోలేమని చెప్పిన హైకోర్టుఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల నేపథ్యంలో బందోబస్తు ఇవ్వలేమని.. 26 తర్వాత రద్దీ ప్రాంతంలో కాకుండా అనువైన ప్రాంతంలో సభ నిర్వహించుకునేందుకు అభ్యంతరం లేదనే వాదనలు విన్న హైకోర్టుఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల లంచ్ మోషన్ పిటీషన్ 27కు వాయిదా వేసిన హైకోర్టు

# ఆలయ భూములను కాపాడాలని కలెక్టర్ కు వినతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) : నల్లగొండ జిల్లా:జనవరి: 20



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ లో అన్యాక్రాంతం అవుతున్న ఆలయ భూములను కాపాడి, రెవిన్యూ అధికారులచే హద్దు రాళ్లు పాతించాలని ఆలయ చైర్మన్ అయితగొని పరమేష్ గౌడ్ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందించారు.ఆలయ భూముల నుండి మట్టి తవ్వకాలు, ప్రయివేటు భూములకు రోడ్లు, కాలువలు తవ్వి కబ్జా చేస్తున్నారని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# మేఘన అభయహస్తం

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండల పరిధిలోని సూగూరు గ్రామంలో షేక్ వక్రీదిన్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాని వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి చనిపోయిన బాధ్యుని కుటుంబానికీ మేఘా రెడ్డిగారు ఆర్థిక సహాయం5000/- రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎర్రవట్టి నరసింహ నాయుడు గారు,సూగు రు గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రామలక్ష్మణ, మందగిరి రాముడు, అప్పరాల మన్యం, కురుమూర్తి, నయ్యద్, సర్దార్ కరెంట్ ఆఫీస్, గొల్ల సహదేవుడు, తెలుగు శివ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమలలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ సమస్యలపై నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము సంవత్సరం గడుస్తున్న వారు ఇచ్చిన హామీలు నేటి వరకు హమాలు కాలేదు అధికారంలోకి రాకముందు రైతులకు 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు ఇప్పుడు 12000 ఇస్తానని చెప్పుకోవడం విడ్డూరం గ్రామంలో అధికారుల పాలన పెట్టి గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉండిపోయాయి వీటిని పట్టించుకునే నాధుడు లేకుండా పోయింది స్థానిక పరిశ్రమలలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి స్థానిక ఎమ్మెల్యే ఎంపీ గ్రామాలను అన్నిటిని పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకొని గ్రామంలో ఉన్న సమస్యల గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు రేషన్ కార్డులు పింఛన్లు గృహ జ్యోతి నిరుద్యోగ భృతి విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మార్టూరు బాలరాజు బూర్గు కృష్ణారెడ్డి మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ చెరుకు లక్ష్మమ్మ పార్టీ సీనియర్ నాయకులు ఎలక రాజు యాదగిరి చింతపల్లి నరసింహారెడ్డి ఎస్ కే ఇబ్రహీం ఘర్ష నరసింహ తూర్పునూరు జంగయ్య చెరుకు రమేష్ గడగోట్టి జంగయ్య చెక్క శ్రీనివాస్ మంద్ర కోటయ్య అవనగంటి అచ్చయ్య చెరుకు సురేషు పర్వతాలు ఇస్తారి పాపయ్య చిమకండ్ల శ్రీరాములు తీగుల శ్రీనివాస్ ప్రసాదం కృష్ణ బక్కరాములు బక్క యాదయ్య అవనగంటి యాదయ్య చీమకాండ్ల రేణుక నత్తి పుష్పమా చీమ కండ్ల నిర్మల డొప్ప పారిజాత నెల్లె పారిజాత డొప్ప కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం సంఘ (డా.బి.ఆర్. ఎ.టీ. జి.ఎస్.ఎ) ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్సీ కోదండరాం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం సంఘ%శీ%(డా.బి.ఆర్.ఎ.టీ. జి.ఎస్.ఎ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం, ఎమ్మెల్సీ కోదండరాం, ఆ సంఘము ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీ జె.ప్రేమ్ లతో కలిసి నూతన సంవత్సర%శీ% 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఫైల్స్ విషయంలో ఆలస్య%శీ% చేయకుండా ప్రభుత్వం పై మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ%శీ% కోసము కట్టుబడి ఉందని ఆయన అన్నారు.ఉద్యోగుల సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని సంఘ నాయకులకు అయన సూచించారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిస్కారం కోసము ప్రభుత్వంతో కలిసి పని చేద్దాం అని తెలిపారు. ముఖ్య%శీ%గా ఉద్యోగుల పెండింగ్ బిల్స్,హెల్త్ కార్డ్స్ కోసం తన వైపున నుండి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకొని రావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిస్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఉద్యోగులు మంచి సేవలు అందించి ప్రభుత్వంకు గొప్ప పేరు తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘము ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీ జె.ప్రేమ్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ కోసము నిరంతరం పనిచేస్తామని తెలిపారు. అనంతరం సంఘం యొక్క జనరల్ బాడీ మీటింగ్ జరిగింది.అందులో 13 అంశాలపై తీర్మానం, చర్చ,ఆమోదం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం సంఘ%శీ% నాయకులు ట్రెసరర్ వి.కైలాష్,వైస్ ప్రెసిడెంట్ ఎం.నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్(విమెన్)అయేషా తబస్సుమ్, జాయింట్ సెక్రటరీ (విమెన్) నీరాజక్షి, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజషన్) కే.శ్రీనివాస్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ ( కల్చరల్ ) యామిని కనకతారా, జాయింట్ సెక్రటరీ ( స్పోర్ట్స్ ) వంశీధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ( పబ్లిసిటీ ) రాజేశ్వర్ గారు మరియు వివిధ శాఖల ప్రతినిధులు (డిఆర్ఎస్),ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్ర జేఏసీ.అధ్యక్షులు సుల్తానా యాదగిరి హైదరాబాద్ జనవరి 20 సెక్రటేరియట్ ప్రజా గొంతుక డెస్క్.





తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధన లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయంలో కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 చదరపు గజాల ఇంటి స్థలము, ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి, నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, రంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్. కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డోలక్. యాదగిరి..సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ అంజలి. మంటి మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల గాజుల యాదగిరి.తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రాంమ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రం లో ఎస్సి వర్గీకరణ కోరుకునేవారిని రాష్ట్రం నుండి బహిస్కరించాలని అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను కొట్టి చంపుతామని హత్యచేయడానికి బహిరంగ ప్రకటనలు చేస్తూ బెదిరిస్తు అనుచిత వాక్యలు చేస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రాంమ్మూర్తి పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఏసిపి ని కలిసి కోరిన ఎంఆర్పిఎస్ పక్షాన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ ఉపాధ్యాక్సులు చీమకండ్ల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి యర్ర గౌతమ్,కార్యదర్శి గుద్దేటి ప్రవీణ్ కోశాధికారి బొడ్డు గణేష మున్సిపల్ అధ్యాక్సులు ఎర్ర శంకర్ ఎంఆర్పిఎస్ మండల కమిటీ కమిటీ సభ్యులు ఉదరి భాస్కర్, ఉదరి రమేష్ కట్టెల లింగస్వామి సీనియర్ నాయకులు ఆరుట్ల లింగస్వామి సీనియర్ నాయకులు, మండల నాయకులు బర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అర్హుల గుర్తింపు కోసమే గ్రామసభలు

రేపటి నుంచి 23 వరకు లబ్ధిదారుల ఎంపికకు కృషి చేయాలి ప్రతీ పేదవాడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు: కేఎల్ఆర్ ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసాకు అర్హులను గుర్తించేందుకు (రేపు) 21 నుంచి 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా గ్రామసభలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించనున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన లిస్టుల్లో పేర్లు లేకున్నా... మరోసారి గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న . నియోజకవర్గ అధికారులు, పార్టీ నేతలతో చర్చించారు. అర్హులకు అన్యాయం జరగకుండా... అనర్హులను ఏరివేసేలా కాంగ్రెస్ సేన అధికారులకు సహకరించాలని కోరారు.మహేశ్వరం, కందుకూరు, తుక్కుగూడ, జల్ పల్లి, బడంగ్ పేట, మీర్పేట్, ఆర్కేపురం, సరూర్ నగర్ మండల, డివిజన్ ల్లో కాంగ్రెస్ నాయకులు రేపటి నుంచి జరిగే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేసి... అధికార యంత్రాంగానికి అందుబాటులో ఉండాలని కిచ్చెన్నగారు సూచించారు.సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్ లో అనేక పారిశ్రామిక ఒప్పందాలు చేసుకుని దావోస్ చేరుకున్నారని కేఎల్ఆర్ తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక (పెట్టుబడులు) సదస్సు ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫోర్త్ సిటీ, స్కిల్ యూనివర్శిటీలో పెట్టుబడులకు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారని గుర్తు చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణ సభకు ఆహ్వానం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి లకు ఆహ్వాన పత్రం అందజేసిన జై భీమ్ మహాసేన మనవ హక్కుల పరిరక్షణ సంఘం. భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రత్యేక పాఠ్యాంశాలుగా చేర్చి బాల బాలికలకు భారత రాజ్యాంగం యొక్క విలువలు విశిష్టత తెలిసేలా రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని జరుగుతున్నది. మార్చి 1 వరకు 250 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మంచింటి అంజన్న ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి లకు ఆహ్వాన పత్రం ఇచ్చి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి,హన్మంత్ రెడ్డి లు స్పందించి కచ్చితంగా సభకు వస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎమ్సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డా.అవిజె జేమ్స్,భూదాల అమర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, శ్రావణ్ కుమార్, బూదాల ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసిన సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో "వ్యయం 5 కోట్ల 41 లక్షల రూపాయలతో" 23, 24, 25, 08, 27, 28, 36, 37, 44 డివిజన్ ల లో చేపట్టిన, చేపట్టు వివిధ అభివృద్ధి పథకాలకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



12 ఏండ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని మధురానుభవం స్థానిక వి డి ఆర్ ఫంక్షన్ హాల్లో, బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 50 మంది విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు తీగల జనార్ధన్, బయాలజీ టీచర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతు న్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజు, గురుమూర్తి, రమేష్, శ్రీనివాస్, అజీముద్దిన, కనకయ్య, గోవర్ధన్ రెడ్డి, అటెండర్ శివాజీ, పూర్వ విద్యార్థిని సాధన, శిరీష, శ్రీలత, యం. సందీప్, జె.శ్రీకాంత్, రాంబాబు, బి.ఉపేందర్, ఎల్లేశ్వర్, శ్రవణ్, ఏ.ఉపేందర్, శంకర్, ఎల్.శ్రీకాంత్, నాగేంద్రబాబు, నాగార్జున్, రమేష్, ఎస్. శ్రీకాంత్, సతీష్, మల్సూర్, నవీన్, గోపి, సి హెచ్.నవీన్, వి. నరేష్, రాధిక, సునీత, స్వరూప, స్వప్న, రజిత, పావని, విజయ, సరిత, సంధ్యారాణి, సి హెచ్. సరిత, మనీష, మౌనిక, యూ.అనూష, శైలజ, స్వరూప, సరిత, టి. నాగరాజు, జి. సందీప్, గణేష్, రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



# మార్కండేయ స్వామి జీవిత చరిత్ర దేశవ్యాప్తం చేసిన చిలుక నర్సప్ప గురుస్వామి ని సన్మానించిన రామకోటి సంస్థ

18 సంవత్సరాల నిర్వీరామ కృషి అమోఘం: రామకోటి రామరాజు

మనదేశ హిందూ సాంస్కృతిక, సాంప్రదాయాలు మర్చిపోవొద్దు అంటూ భారతదేశం అంతా పర్యటించి సోమవారం నాడు గజ్వేల్ కు చేరుకున్న శుభ సందర్భంగా శ్రీ చిలుక నర్సప్ప గురుస్వామిని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సీతారాముల చిత్రం పటంతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలనుండి మార్కండేయ మాల దీక్షను భారతదేశమంతా వ్యాప్తిచేసి, మార్కండేయ జీవిత చరిత్రను వివరిస్తూ ప్రతి వ్యక్తిలో భక్తిభావం నింపుతూ లక్షలకు పైగా మాలలు స్వీకరింపజేసిన చిలుక నర్సప్ప ధన్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యుడు సుధాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేత ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 20) సూర్యాపేట:



తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధన లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి ల ఆధ్వర్యంలో హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 చదరపు గజాల ఇంటి స్థలము, ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి, నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# అపోలో ఫార్మసీ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 20 (ప్రజాగొంతుక):



గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసీని మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రామ్ మోహన్ ,సిఓఓ ప్రసాద్,మేనేజర్ కృష్ణ ,సిఓఓ రెడ్డప్ప రెడ్డి ,రామ్ కుమార్ (డీజీఎమ్ ),సుబ్బారెడ్డి (డీజీఎమ్ ),గంగి రెడ్డి (డీజీఎమ్ ),నాగరాజు (మేనేజర్), బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దార్గుపల్లి నరేష్, ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫీల్డ్ వెరిఫికేషన్ రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్

గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి)

టేక్మాల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వ్యవసాయ యోగ్యం గాని భూములను సందర్శించిన కలెక్టర్, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చదువు చెప్పిన గురువులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము అంటూ 21 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకేచోట కలుసుకున్నారు. మధురస్మృతులను నెమరేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తారతమ్యాలు లేని లేత వయసులో చదువుతూ స్నేహితులైన వారంతా తంగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తికాగానే ఎటు వారు అటు విడిపోయారు. 21ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకునేసరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇదాంత తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం చోటుచేసుకుంది. ఇదే పాఠశాలలో 2003 – 2004 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. వారంతా ఒకే చోట కలుసుకుని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.



# కుమ్మరి శాలివాహన కుటుంబలకు ప్రభుత్వం కలిపించిన అవకాశలను ఉపయోగం చేసుకోవాలి.కామారెడ్డి జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.కరుణాకర్.21/01/25

ప్రభుత్వ ఆదేశాల మేరకు కుమ్మరి శాలివాహన కులాల కుటుంబాలకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 148 ప్రకారం కుమ్మర శాలివాహన కులాల కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన బంక మట్టి ని చెరువుల నుండి ఎలాంటి రుసుము చెల్లించకుండా పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఫ్యూయల్ ఉడ్ (%టబవశ్రీ ఀశీశీ%) పెంచుకోవడం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ప్రభుత్వం అనుమతించిందనీ, కాలుష్య నివారణలో భాగంగా మట్టి బాటిల్స్, కప్పు లు తయారు చేసుకోవడానికి ప్రోత్సాహం కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 20 (ప్రజాగొంతుక):

చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ కెఎస్ ఆర్ ఎన్క్లేవ్ కాలనీలలో రూ.1 కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(%ఖ+ఴ%) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్,జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని , పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని గాంధీ తెలిపారు. ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ సుబ్రమణ్యం, నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల మండలం పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామనికి చెందిన పెరికేటి వరుణ్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆదివారం మరణించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పీపల్ పహాడ్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 14,500 రూ. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మెట్టు మహేశ్వర్ రెడ్డి, నాయకులు చిర్క అశోక్ రెడ్డి,దోసపాటి అశోక్, బత్తుల మల్లేష్,తాళ్ల రమేష్,రోషనగారి ఎల్లేష్,నవీన్,శంకరయ్య, యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# టిటిడికి రూ.6 కోట్ల విరాళం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

టిటిడికి రూ.6 కోట్ల విరాళం చెన్నైకి చెందిన దాత శ్రీ వర్ధమాన్ జైన్ ఆదివారం టిటిడి ట్రస్టులకు రూ.6 కోట్లు విరాళంగా అందించారు. తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆయన ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కోసం రూ. కోటి విలువైన డిడిలను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. టిటిడి ట్రస్టులకు గతంలో ఈ దాత అనేక మార్లు విరాళంగా అందజేశారు





## మూడు రోజులపాటు గ్రామసభలు :

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,జనవరి 20:




మెదక్ జిల్లా. శివంపేట మండలంలో మూడు రోజుల పాటు గ్రామ సంపులు నిర్వహిస్తామని మండల ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రివ్యూ మీటింగ్ నిర్వహించరు. ఎంపీడీవో మాట్లాడుతూ శివంపేట మండలంలోని 37 గ్రామపంచాయతీలలో 21,22,23 గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

## గిరిజన బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 20:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని సీతారాం తాండా గ్రామ పంచాయతీలో బాణోత్ లక్ష్మణ్ అనారోగ్యం బాగాలేక మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సొంత నిధులనుండి 5000 రూపాయలు, గ్రామ శాఖ అధ్యక్షుడు కాట్రోత్ రాజేందర్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో సీతారం తండా, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్, రామవత్ లక్ష్మణ్,మహేందర్,చందర్, నాగేష్, అశోక్, కబీర్ దాస్,విజయ్, శ్రీను,సురేష్,బాబా, రత్నాపూర్ అల్లం శివయ్య మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం రాములు పై దాడికి నిరసన

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తంబాలపల్లి రాములపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం దుమ్ముగూడెం మండలంలోని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ, ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములపై గత ఏడాది డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలకు చొరబడి విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ సంఘటనపై ఈనెల 12న హైదరాబాదులో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలోని 23 ఉపాధ్యాయ సంఘాల తో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిందితులను కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేస్తూ ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే సోమవారం దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాజు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు %ఖ%.వేంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి %దీ%. రవి, టిపిటిఎఫ్ కమిటీ కన్వీనర్ ఏ. రామచంద్ర, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలి.

పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న బేటి బచావో బేటి పడావో పథకం ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి.

అదనపు కలెక్టర్ నగేష్. ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి)




సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక కేంద్రం మరియు మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై సమన్వయ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, , అదనపు ఎస్పీ మహేందర్ ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖలతో సమన్వయ ఏర్పాటు చేసుకుని ఆడపిల్లల ఎదుగుదలకు సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో ఆడపిల్లలని స్మృతి పెంచడానికి గ్రామాల్లో తరచు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టపరమైన సంరక్షణ కల్పించి కృషి చేయాలి అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షణ పై ప్రజలకు వివరిస్తూ బాలిక సాధికారత దిశగా జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. బాలికల మెరుగైన రక్షణలో వారి విద్యను ప్రోత్సహించడంలో లింగ వివక్షతతో కూడిన సెక్స్ ఎంపికపద్ధతులను నిరోధించడంలో గణనీయమైన కృషి చేసిందని చెప్పారు. బేటి బచావో బేటి పడావో పథకం 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడానికి కార్యచరణ ముమ్మరం చేయాలన్నారు,పాఠశాలల్లోని బాలికలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, సిడిపిఓ లు, సఖి మహిళా సాధికారత బృందాలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ హరగోపాల్,గడ్డం లక్ష్మణ్ ల అరెస్టు హేయమైన చర్య.జె.గణేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి మైలారం గుట్ట మైనింగ్ అక్రమ తవ్వకాలను నిలిపివేయాలంటూ వెళ్లిన ప్రొ.హరగోపాల్, ప్రొ.గడ్డం లక్ష్మణ్ ఇతర నేతలను నాగర్ కర్నూల్ పోలిసులు కస్టడి లోకి తీసుకోవడం హేయమైన చర్య.ఈ అక్రమ నిర్బంధాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం ఖండిస్తూంది.వారిని భేషరత్ గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాట్లు పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కె.సింధు జిల్లా ప్రధాన కార్యదర్శి. జె.గణేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడితే ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని చిలుక పలుకులు పలికి నేడు గద్దెనెక్కినాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయటంలో గత ప్రభుత్వ వైఖరిని అవలంబిస్తుంది. పౌర హక్కుల సంఘాల నాయకులను, మేధావులను నిర్బంధించడం ప్రజాస్వామిక పాలన ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు.పేద ప్రజల భూములను అన్యాయంగా,అక్రమంగా అభివృద్ధి పేరిట మైనింగ్, ఇండస్ట్రియల్ తదితర అభివృద్ధి పేరుతో ప్రజల జీవనాన్ని ధ్వంసం చేస్తున్నారు.మైలారం గుట్టలను మైనింగ్ పేరుతో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ తవ్వకాలను నిలిపివేయకుండా చోద్యం చూస్తున్న ప్రభుత్వం అక్రమార్కులకు కొమ్మకాయటమే అవుతుంది.తక్షమే మైలారంలో అక్రమ తవ్వకాలను నిలిపివేయాలి. అక్రమంగా అదుపులోకి తీసుకున్న ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తదితర నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి....

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు)ి ప్రతి గ్రామంలో జరిగే గ్రామసభల్లో గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పట్టణ వార్డు అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు తప్పకుండా పాల్గొని లబ్దిదారులకు సహకరించాలని డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుంది. కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుంది.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

## గంగపురం గ్రామ అభివృద్ధి పై బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు ఖండిస్తున్నాం ...




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో గంగపురం గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు మాట్లాడిన మాటలు అన్ని అవాస్తవాలని గంగపురం గ్రామ మాజీ సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గంగపురం సర్పంచ్ బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని మాట్లాడిన మాటలు ఖండిస్తున్నాను అని అన్నారు. గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గంగాపురం గ్రామాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. అప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలో ఎలాంటి అభివృద్ధికి గ్రామం నోచుకోలేదని తెలియజేశారు. గతంలో ఎస్సీ కాలనీలో కమిటీ హాల్, గ్రామంలో సిసి రోడ్లు, 25 ఇందిరమ్మ ఇల్లు, కాలభైరవ టెంపుల్ వరకు కంకర రోడ్డు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 250 మీటర్ల వరకు సిసి రోడ్డు, ఇంకా 250 మీటర్ల వరకు సిసి రోడ్డు వెయ్యడానికి ప్రపోజల్ చేయడం జరిగిందని ,అలాగే గ్రామపంచాయతీ భవన్ ఏర్పాటు చేయడానికి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో రానున్న రోజుల్లో నూతన గ్రామ పంచాయతీ భవనం కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలోనే నిర్మిస్తామని తెలియజేశారు. జనగామ ప్రాంత గ్రామాల అభివృద్ధి కొమ్మూరి ప్రతాపరెడ్డి తోనే సాధ్యమని తెలియజేశారు. గ్రామ అభివృద్ధిపై బహిరంగ సవాలుకు సిద్ధమని సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమ పథకాలు....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంరేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ల విషయంలో ఎవరూ అపోహపడవద్దని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయని పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నార్సింగ్ ఎల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారో బిఆర్ఎస్ నాయకులు లెక్క చెప్పాలన్నారు. జనవరి 26 నుండి నాలుగు పథకాలు (రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అర్హత ఉన్న వాళ్లకు రేషన్ కార్డులు,ప్రజాపాలన, గ్రామ సభల్లో పెట్టుకున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని పరిమితి లేకుండా అర్హులకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల పథకాలు ప్రజా ప్రభుత్వం ద్వారా ఇవ్వబోతున్నామని తెలియజేశారు.